MLA
డిసెంబర్ 18-25, 2010 9

కవితలు

## అన్నమయ్య సంకీర్తలన రత్నాకరము

### అలమేలు మంగ



రాగం : భరవి
స్వర రచన : శ్రీ నేదునూరి కృష్ణమూర్తి

అలమేలు మంగ నీ వభినవ
రూపము
జలజాక్షు కన్నులకు
చవులిచ్చేవమ్మా॥

గరుడాచలాధీశు ఘనవక్షమున నుండి
పరమానంద సంభరితవై
నెరతనములు చూపి నిరంతరము నాథుని
హరుషించగ జేసితి గదమ్మా॥

శశికిరణములకు చలువల చూపులు
విశదముగా మీద వెదచల్లుచు
రసికతపెంపున కరగించి యెప్పుడు నీ
వశము చేసుకొంటి వల్లభు నోయమ్మా॥

రట్టడి శ్రీ వేంకట రాయనికి నీవు
పట్టపురాణివై పరగుచు
వట్టి మాకు లిగిరించు వలపుమాటల విభు-
జట్టిగొని పురమున సతమైతివమ్మా॥

### అలవటపత్రశాయివైన

రాగం : శంకరాభరణం
స్వర రచన : శ్రీ ఎం.ఎస్.బాలసుబ్రహ్మణ్యశర్మ

అలవటపత్రశాయివైన రూపము ఇట్టిదని
కొలువై పొడచూపేవా గోవిందరాజా॥

పడతులిద్దరి మీద పాదములు చాచుకొని
ఒడికపు రాజసాననొత్తిగిలి
కడలేని నిజనాభికమలమున బ్రహ్మను
కొడుకుగా కంటివిదె గోవిందరాజా॥

సిరుల సొమ్ములతోడ శేషునిపై పవళించి
సొరిది దాసుల కృప జూచుకొంటాను
పరగు దైత్యుల మీద పాము విషమలే నీవు
కురియించితివిగా గోవిందరాజా॥

శంకు చక్రములతోడ చాచినకరముతోడి
అంకెల శిరసుకింద హస్తముతోడ
తెంకిని శ్రీ వేంకటాద్రి దిగువతిరుపతిలో
కొంకక వరములిచ్చే గోవిందరాజా॥

- గరికపాటి వెంకట్

# ఆత్మీయతకు, నిబద్ధతకు, నిజాయితీకి పర్యాయపదం ఆదర్శ ఉపాధ్యాయుడు "మారం రాజు సత్యనారాయణరావు"

ఖమ్మం కళాశాలలో పియుసి, మొదటి రెండు సంవత్సరాల బీయెస్సీ డిగ్రీ కోర్సుపూర్తి చేసుకుని మిగిలిన ఏడాది చదువు కొనసాగించడానికి హైదరాబాద్ న్యూ సైన్స్ కాలేజీలో నేను చేరిన ఏడాదే, 1965లో, ఖమ్మం కాలేజీలో పొలిటికల్ సైన్స్ లెక్చరర్‌గా బదిలీ మీద వచ్చారు మారం రాజు సత్యనారాయణరావుగారు. ఆ రోజుల్లో ఖమ్మం సమితి కింద వున్న మా గ్రామాల్లో రాజకీయ పోరు రాయలసీమ ముఠా తగాదాల మొతాదులో, వాటిని మరిపించే స్థాయిలో వుండేవి. కాంగ్రేస్ పార్టీలోని ఒక వర్గంతో, కాంగ్రేస్ పార్టీలోని మరో వర్గం కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్)తోడ్పాటుతో ఆధిపత్య పోరులో హత్యా రాజకీయాలు నడుస్తుండేవి. ఇరు పక్షాలకు చెందిన ముఖ్య నాయకులెందరో హత్యకు గురయ్యారు కూడా. అప్పట్లో సీపీయంకు మా గ్రామాల్లో నాయకత్వం వహిస్తున్న స్వర్గీయ గండ్లూరి కిషన్‌రావు మారం రాజుగారి ఇంటికి తరచూ వస్తుండేవారు. నాకు కూడా సీపిఎం పట్ల వున్న అభిమానంతో గ్రామ రాజకీయాల్లో ఆసక్తి కలగడం, కిషన్‌రావు మీద గౌరవం వుండటం, మారం రాజుగారిని తరచుగ కలవడానికి అవకాశం కలిగించింది. మారం రాజుగారు, నాకు తెలిసినంతవరకు ఏ పార్టీకి చెందిన వాడు కాదు. కమ్యూనిస్టులతో సహా అందరితోను సన్నిహిత సంబంధాలుండేవి. కాకపోతే అధ్యయన పరంగా, రాజకీయ శాస్త్ర అధ్యపకుడిగా మార్క్సిజం అన్నా-కమ్యూనిజం అన్నా వీలున్నప్పుడల్లా "మేధో మధనానికి" సిద్ధపడేవారు. బహుశా అదే మా ఇద్దరి మధ్య మరింత సాన్నిహజత్యానికి దారి తీసిందనుకుంటారు. బహుశా మొదట్లో గండ్లూరి ప్రభావం, ఆ తర్వాత స్థానిక డాక్టర్ యలమంచిలి రాధాకృష్ణమూర్తిగారి వంటి 'మేధావుల' ప్రభావం ఆయన మీద కొంత పడి అధ్యయన పరంగా ఆ దృక్పదం వున్న వారితో ఇతరులకంటే కొంచెం ఎక్కువ సాన్నిహిత్యం కలిగుండాలి.

మారంరాజు సత్యనారాయణరావు పొలిటికల్ సైన్స్ తరగతుల్లో పాఠాలు చెప్పే విధానాన్ని ఎంతో అభిమానంగా-గౌరవంగా ఆయన విద్యార్థులు చెప్పుకునేవారు. చక్కటి సందర్భోచిత ఉదాహరణలతో వర్తమాన రాజకీయాలకు అన్వయించుకుంటూ, పొలిటికల్ సైన్స్-పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్ పాఠ్య పుస్తకాల్లోని విషయాలను సులభంగా అందరికీ అర్థమయ్యే విధంగా వివరించేవారు. నేను డిగ్రీలో సైన్స్ చదువుకున్నా, పోస్టు గ్రాడ్యుయేషన్ "పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్"లో చేయడానికి స్ఫూర్తి కలిగింది బహుశా సత్యనారాయణరావుగారి సాన్నిహిత్యం వల్లనే అనాలి. ఆయన రాజకీయా శాస్త్రంలోని విషయాలను తీరికున్నప్పుడల్లా చెప్పే పద్ధతికి ఆకర్షితుడనైన నేను, అవకాశం దొరకగానే ఎంఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో చేశారు.

నాకు అప్పుడప్పుడూ వర్తమాన రాజకీయాల గురించి, గత కాలం నాటి రాజకీయాలను ప్రస్తుత పరిస్థితులకు అన్వయించడం గురించి, పత్రికల్లో వ్యాసాలు రాసే అలవాటుంది. నేనేదైనా అంశం గురించి రాయదల్చుకున్నప్పుడు, విషయ సేకరణ నేను సంప్రదించే వారిలో అతి ముఖ్యుడు మారం రాజు సత్యనారాయణరావుగారు. కలిసినప్పుడల్లా ఆర్టికల్ రాయడానికి కావాల్సినంత సమాచారం ఆయనిస్తుంటారు. వారసత్వ రాజకీయాలు కాంగ్రేస్ పార్టీలో ఎలా అంతర్భాగం అయ్యాయి, ఎలా ధిక్కార పర్వాల-అసంతృప్తి కాండల అఖిల భారత జాతీయ కాంగ్రేస్ ప్రస్థానం సాగించింది, భారత జాతీయ కాంగ్రేస్ పార్టీని-పార్టీ కార్య కలాపాలను ప్రభావింతం చేసిన మితవాద భావాల "మాడరేట్ల" ప్రభావం క్షీణించి, మిలిటెంట్ భావాల వారి పలుకుబడి పెరగడంతో, 1907లో పార్టీలో ఎలా చీలికొచ్చింది నాకు వివరించింది ఆయనే. నీలం-కళా వెంకట్రావుల వ్యూహంలో, మద్రాస్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వున్న ప్రకాశం పంతులు రాజీనామా చేయడంతో గవర్నర్ పాలన విధించిన విధానం, శాసనసభను రద్దుచేయడం నాకు చెప్పింది ఆయనే. కొండా వెంకటరంగారెడ్డి, మర్రి చెన్నారెడ్డి, పాగా పుల్లారెడ్డి, బొమ్మకంటి సత్యనారాయణరావు ప్రభృతులు నీలం సంజీవరెడ్డికి వ్యతిరేకంగా పార్టీని వదిలి, "డెమోక్రాటిక్ పార్టీ"ని స్థాపించిన వైనం ఆయనకు తెలిసినంతగా ఇతరులకు తెలవకపోవచ్చునేమో! బొమ్మకంటి చెప్పిన "హైదరాబాద్ స్వాతంత్ర్య పోరాటం" నేను రాయడానికి ప్రోత్సహించింది మారం రాజుగారే.

ఇంటర్మీడియట్, బియ్యే, ఎంఏ (పొలిటికల్ సైన్స్) హైదరాబాద్ నిజాం కళాశాలలో ముగించుకున్న మారం రాజు సత్యనారాయణరావుగారు "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గాల"



వనం జ్వాలా నరసింహారావు

## మరమరాలు

మీద 1979-1983 మధ్య కాలంలో పరిశోధన చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ తెచ్చుకున్నారు. ఆయనకు "పీహెచ్‌డీ" వచ్చిన విషయం అందరికి తెలిసే అవకాశం ఉన్నా, తన పరిశోధనలో భాగంగా ఎవరెవరిని కలిసిందనే విషయం బహుశా చాలా మందికి తెలియకపోవచ్చునేమో! ఆయన కలిసి విషయ సేకరణలో అభిప్రాయాలు పొందిన ప్రముఖుల్లో నలుగురు మాజీ ముఖ్యమంత్రులు, స్వర్గీయులు కాసు బ్రహ్మానందరెడ్డి, పీవీ నరసింమారావు, టంగుటూరి అంజయ్య, కోట్ల విజయభాస్కరెడ్డి వున్నారు. పీవీ గారిని కలిసినప్పుడు మిగతా విషయాలకు అదనంగా "భూ సంస్కరణల" విషయం ప్రస్తావనకొచ్చింది. జవాబును దాటవేసిన పీవీ, ఆ విషయాలను గురించి నిష్పక్షపాతంగా తెలుసుకోవాలంటే, తన చుట్టుపక్కలున్న వారిని, తన ఆంతరంగికులైన వ్యక్తిగత కార్యదర్శిని, ఆఖరుకు తన డ్రైవర్‌ను కలిస్తే బాగుంటుందని సూచించాడట. కాసు బ్రహ్మానందరెడ్డి ఆయన అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పడమే కాకుండా, మరిన్ని వివరాలకు ఆయన మంత్రివర్గ సహచరుడైన రొండా నారపరెడ్డి గారిని కలవమని సలహా ఇవ్వడం, ఆయనను కలిసి మారంరాజు గారు తనకు అవసరమైన సమాచారాఇశ్రీన్న సేకరించడం జరిగింది. సత్యనారాయణరావుగారికి "అల్లుడి మార్యాదలు" చేశారాయన. విజయభాస్కర్‌రెడ్డిని కలిసేందుకు వెళ్ళారట. ఆయన కలిసిన రోజున బిజీగా ఉన్న విజయభాస్కర్‌రెడ్డి, మర్నాడు రమ్మని చెప్పారట. మర్నాడు కూడా ఆయన బిజీగా వుండొచ్చుకదా అన్న సందేహం వ్యక్త పరిచారు మారం రాజు. వెంటనే, తన ఆంతరంగిక సిబ్బందిలో ఒకరిని పిలిచి, మర్నాడు మారం రాజు వచ్చిన సమయంలో, తాను "బాత్‌రూమ్"లో తప్ప ఎక్కడున్నా-ఎవరితో మాట్లాడుతున్నా, ఆయనను తన దగ్గరకు తీసుకురమ్మని ఆదేశాలిచ్చారట. ఆయన మాట ప్రకారమే, ఐదారు గంటల సమయం మారంరాజుగ్రంథం కొరకు కేటాయించారట. అదీ, విజయభాస్కర్‌రెడ్డి 'కమీట్‌మెంట్" అన్నారు సత్యనారాయణరావుగారు నాతో.

1960లో ఎంఏ పూర్తిచేసిన మారంరాజుగారు మొదట సిద్ధిపేట కాలేజీలోను, తర్వాత రాజమండ్రి, ఖమ్మం, నల్గొండ, సత్తుపల్లి కళాశాలలోను పొలిటికల్‌సైన్స్ లెక్చరర్‌గా పనిచేశారు. రెండవ పర్యాయం ఖమ్మంలో పనిచేస్తున్నప్పుడు అప్పటి సార్వత్రిక విశ్వవిద్యాలయంలో ఒక్క ఉపకులపతి పదవి మినహా అన్ని పదవులను నిర్వహించారు. రిజిస్ట్రార్‌గాను, రాజకీయ శాస్త్రం విభాగానికి సంబంధజంచిన



అనేక అంశాలపై పుస్తకాలు రాశారు. 1983 ఎన్‌టీఆర్ ఎన్నికల విజయంపై 'ఎన్నికల రాజకీయాలు" అనే పరిశోధనాత్మక గ్రంథం రాశారు. ఇందిరాగాంధీ మెదక్‌లోక్‌సభకు పోటీ చేసి గెలిచినప్పుడు, ఎన్నికల ముందు, ఎన్నికల అనంతరం నియోజక వర్గంలో అధ్యయనం చేసేందుకు మారం రాజు గారు విస్తృతంగా పర్యటించారు. నారాయణ్‌ఖేడ్ సమీపంలోని ఒక గ్రామంలో మొత్తం ఆరువందల ఓట్లలో ఒకే ఒక్క ఓటు ఇందిరకు పడడం ఆశ్చర్యం కలిగించిందంటారాయన. ఆ గ్రామ పెద్ద (వకీల్‌సాబ్) చెప్పిన వారికే తాము ఓటు వేశామని గ్రామస్తులు చెప్పిన విషయాన్ని ఇప్పటికీ గుర్తు తెచ్చుకుంటుంటారు మారం రాజుగారు.

మారం రాజు సత్యనారాయణరావుగారిది విలక్షణమైన వ్యక్తిత్వం. తనకు చేతనైనంత సహాయపడాలనే మనస్తత్వం ఆయనను చాలా మందికి సన్నిహితుడిని చేసింది. పాతిక-ముప్పై సంవత్సరాల క్రితం మా బంధువుల ఇళ్ళల్లో వివాహాలు జరిగినప్పుడు, ఇప్పటిలా అప్పట్లో అన్నీ కాంట్రాక్టుకు ఇచ్చే ఆనవాయితీ లేదు. నాకు తెలిసినంతవరకు, చాలా పర్యాయాలు, చాలా మందికి ఆ విషయాల్లో తోడ్పడి "ఆదుకున్న వ్యక్తి" మారం రాజు సత్యనారాయణరావుగారు. వివాహాల్లో ఆడపెళ్ళివారి పక్షాన "నిలబడి", మగపెళ్ళి వారికి కావాల్సిన సామానులను బద్రపరిచిన "స్టోర్స్" బాద్యతను ఏ ఇబ్బందులు కలగకుండా అనుక్షనం నిర్వహించే "ఆత్మీయుడు"గా మారంరాజు సత్యనారాయణరావుగారిని జ్ఞాపకం చేసుకోని బంధువులు బహుశా ఎవరూ లేరంటే అతిశయోక్తి కాదేమో!

ఇలాంటి, అలాంటి మహనీయుడు మా బాబాయి మారం రాజు సత్యనారాయణరావుగారు "అధ్యాపక వృత్తిలో" ఏభై వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో నమస్కార పూరిత అభినందనలు తెలియ జేసుకుంటున్నాను. 1983లో ఆయనకు "ఉత్తమ ఉపాధ్యాయుడి" పురస్కారం వచ్చిన విషయాన్ని జ్ఞప్తికి తెచ్చుకుంటూ, ఆయనను అభిమానించే అందరికీ ఆ విషయాన్ని మరో మారు గుర్తు చేస్తున్నాను.

ఈ వారం కథానిక

## అడకత్తెరలో పోకచక్క

4వ భాగము

(రచయిత కందిబండ నరసింహారావు)



ఇన్ని ఇస్తున్నా మేము ఏమీ చేయలేదని మా మీద దుష్ప్రచారం చేసి మళ్ళీ పదవిలోకి రావాలని ప్రత్యర్థులు ప్రయత్నం చేస్తున్నారు. నమ్మకండి. మేము పదవిలోకి వస్తే ప్రతి పేదవాడికి మోటారుసైకిల్ యిస్తాము. 5 గేదెలె, 5 ఆవులు ఉచితంగా యిస్తాము. ప్రతి వాడికి 5 ఎకరాల పొలం యిస్తాము. నమ్మండి మాకే ఓటువేయండి అని చెప్పాడు.

ఈ వార్తలన్నీ చదివి. ఇడ్లి కాఫీ త్రాగి తిరిగి ఖమ్మం వైపు బయలుదేరాను. దానిలో మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో తల్లాడలో భోజనం చేద్దామని హోటల్‌కి వెళ్లాను. అక్కడ... కొంతమంది సినీ నటులు అభిమాన సంఘాలవాళ్ళు...

మన అభిమాన నటుడి కృష్ణమోహన్ కూతురి పెండ్లికి హైద్రాబాద్ వెళ్ళాలి. నీవు కూడా రావాలి అని యింకొకడికి చెప్తున్నారు. అట్లనా అదే రోజు మన మంత్రిగారి వెంకటరాజు కూతురు, రామశర్మతో జరుగుతుంది మేము గూడా వస్తున్నాము. అందరం అక్కడ కలుద్దాం అన్నారు.

అదే మాట వీళ్ళురాజులు, వాళ్ళు బ్రాహ్మలు పెండ్లేమిటి. పెండ్లియిష్టం లేదని వెంకటరాజుగారు అమ్మాయికి బలత్కారంగా తీసుకొని వచ్చాడటగదా!

మళ్ళీ ఒప్పుకున్నాడా... ఏమిటి...

అవును అమ్మాయి అతన్నే చేసుకుంటానని పట్టుబట్టిందట

నిజమే... పెద్దొళ్ళు ఏది చేసినా చెల్లుబాటవుతుంది.

ఆ మటలన్నీ వినుకుంటూ, భోజనం చేసి తిరిగి బయలుదేరి వైరా వరకు వెళ్ళాను. అక్కడ గాంధీ విగ్రహం దగ్గర ఒక స్వాతంత్ర్య సమర యోధుడు... ఒక చిన్న మైకు ముందు ఉపన్యాసం యిస్తున్నాడు. కనీసం రెండు వందలమంది ప్రేక్షకులు లేదు.

సోదర సోదరీమణులారా...

మా నాటి నాయకులకు, ఈ నాటి నాయకులకు ఎంతో తేడా వుంది. ఆనాటి నాయకులు, ఏ కులాన్ని గాని, మతాన్నిగాని పణాంగా పెట్టి పదవిలోకి రావాలని అనుకోలేదు. అట్టడుగు జనాన్ని, మధ్యతరగతి వాళ్ళను. పారిశ్రామిక వేత్తలను అందరిని దృష్టిలో పెట్టుకొని వాగ్దానాలు యిచ్చేవారు. అన్నీ వుండగనే యిస్తామని క్రిందవాడిని పరిశ్రమలు, స్థలాలు, రాయితీలు యిస్తామని పైవాడికి చెప్పి ఓట్లు వేసుకొని పదవులలోకి వస్తున్నారు. ఎవరి మీద భారం వేసి యివన్నీ చేస్తున్నారు. చివరకు మధ్యతరగతివాడు అడకత్తెర పోకచక్కలే ఉన్నా లేని వాడి మధ్య వుండి లేని వాడు హరించుకు పోతున్నారు. ఇది గమనించండి... ఈ బాధ భరించలేక ఆత్మహత్యలకు. గుండెపోటులకు బలి అవుతున్నాడు. గమనించండి అని చెప్పి ఉపన్యాసాన్ని ముగించాడు.

ఆవు సన్యాసం నన్ను కదిలించి వేసింది. వెంటనే ఖమ్మం వైపు బయలుదేరి ఖమ్మం వూరుముందుకు వెళ్ళేవరకు ఒక త్రాగుబోతు పాట పాడుకుంటూ నా మోటార్‌సైకిల్ ముందుకు వచ్చాడు.

గుడిసెలో వున్నా...
అడవిలో వున్నా...
పట్టించుకోని ప్రపంచం ఇది
మగువైనా, మగవాడైనా తాగాలి
సారా, చుట్ట కల్లు మా జీవిత భాగస్వాములే
వల్లుగాని యిల్లుగాని ఎవరికిచ్చినా ఫర్వాలేదు
మమ్ములకేమి అనుకోరు
మాజీవితం, గొప్పోడి జీవితం ఒకటే
గొప్పోరు యేడంతుస్థల మేడలో వుంటే
గుడిశలో వుంటాము మేము
వాళ్ళూ దేశం చూస్తారు... మేము దేశం చూస్తాము.
గొప్పోడు ఖరీదైన సారా తాగితే
ఖర్చుతక్కువ సారాత్రాగుతాము.
వల్లు నమ్మినా, ఇల్లునమ్మినా మా యిద్దరికీ ఏమీ ఇబ్బంది లేదు.
చెట్టు చాటున గుడిసెచాటున మేముంటే
అయిదు నచ్చత్రాల హోటళ్ళలో వాళ్ళుంటారు
మాయిద్దరికేమి యిబ్బందిలేదు. ఎవరూ ఏమీ అనుకోరు.
మధ్య తరగతోడి జీవితం చూస్తే జాలేస్తుంది.

(తరువాయి వచ్చే వారం)